ఇడు-ఇన=ఇడ్*-ఇన=ఇడిన (6:505) (*చూ. 4.2.2.1)

-అ(భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

విను-అ-విన్న్*-అ=విన్న (6:11048) (చూ. 4.2.2.1)

* -ఆ, -అ, -అన్ ప్రత్యయాలముందు ఈ వర్గ ధాతువులలోని చివరి నకార, డకారాలు ద్విత్వం అవుతాయి. అయితే; డకార ద్విత్వ రూపాలు (ఇడ్డఁ వంటిరూపాలు) శ్రీరామాయణంలో లేవు.

-ఇనన్(చేదర్థకం/అప్యర్థకం) ముందు:

అను-ఇనన్=అన్*-ఇనన్=అనినఁ(6:11415) (*చూ. 4.2.2.1)

విను-ఇనన్-=విన్*-ఇనన్=వినినన్ (3:4084) (*చూ. 4.2.2.1)

-అన్(చేదర్థకం/అప్యర్థకం)ముందు:

కను-అన్=కన్*-అన్=కన్న్-అన్=కన్నన్ (2:4934) (*చూ. 4.2.2.1)

(ii) ఈ ధాతువుల్లోని అన్వాదులకు -తి, -దు, -ట ప్రత్యయాలు పరమైనపుడు ధ్వాత్వంత నుకారానికి వికల్పంగా సున్న వస్తుంది. ("తిదుటలు పరంబులగునపుడు డన్వాదుల నుస్థానంబున సున్నయు నుండు డులోపంబును విభాష నగు" (బాలవ్యా. క్రియా.:58))

ఉదా.

-తి (భూతకాలికం)ముందు:

కను-తి-న్=కం-తి-న్=కం-టి*-న్=కంటిన్ (3:512)

విను-తి- ఁ=విం-తి- ఁ=విం-టి*- ఁ=వింటిఁ (6:11076)

* అన్వాదులకు చేరిన -తి ప్రత్యయం -టిగా మారుతుంది. (చూ.iii (1))

-దు (తద్ధర్మార్థకం/భవిష్యాత్కాలికం)ముందు:

అను-దు-న్=అం-దు-న్=అందున్ (2:9747)

-ట (భావార్థకం) ముందు:

అను-ట=అనుట (2:9753)

'-ట'ముందు అనులోని ను సున్నగా మారిన ధాతు రూపానికి శ్రీరామాయణంలో ఒక ఉదాహరణ కనిపిస్తోంది.

అను-ట=అంట-ఇ=అంటి-వ్-ఇ=అంటివి (5:2585)

తి,దు,టలు మాత్రమే కాకుండా శత్రర్థక ప్రత్యయం(-చున్)ముందుకూడా అను లోని ను వికల్పంగా సున్నగా మారుతుంది.

అను-చున్=అం-చున్=అంచున్ (6:1594)
అను-చున్=అనుచున్ (6:1025)

(iii) ప్రత్యయంలో మార్పు:

(1) అన్వాదులకు చేరిన -తి ప్రత్యయం -టిగా మారుతుంది. ఉండు ధాతువుమీద చేరిన -తి కూడా -టిగా మారుతుంది.

ఉదా.
కను-తి-న్=కం*-తి-న్-కం-టి-న్=కంటిన్ (6:10547)

* తి,దు,టలు పరమైనపుడు అన్వాదులలోని 'ను'కు పూర్ణానుస్వారం వస్తుంది. (చూ.ii)

తి,దు,ట,లుగాని, -చున్గాని పరమైనపుడు పడ్వాదులలో ఎటువంటి మార్పు ఉండదు.

ఉదా.
పడు-ట-యు=పడుటయు (6:9258)
తూఁగి పడు-చు=తూఁగి పడుచు (5:1071,72)

(2) 'కను' (చూచు) ధాతువులోని ఆద్యక్షరం -అన్ (అన్నంతం) ముందు వికల్పంగా దీర్ఘం అవుతుంది.

దీర్ఘం వచ్చిన రూపం:

కానఁగలేక (3:4316, 5:2789)

దీర్ఘం రానిరూపం:

కనలేక (2:4408, 2:7214)

(3) సంయుక్త ధాతువులలో సహాయక క్రియగాచేరే '-కొను'లో కింది మార్పులు కనిపిస్తున్నాయి.

(i) విధ్యర్థకంలో '-కొను'కి '-మ్మ' ప్రత్యయం పరమైనపుడు '-కొను'లోని 'ను' లోపిస్తుంది. '-ము' ప్రత్యయం పరమైనపుడు లోపించదు.

ఉదా.

-మ్మ ప్రత్యయం ముందు:

కై-కొను-ఉ-మ్మ=కైకొమ్మ (1:462)

-ము ప్రత్యయం ముందు:

కై-కొను-ఉ-ము=కైకొనుము (1:1463)

(ii) సహాయక క్రియ అయిన '-కొను'కు క్త్వార్థ ప్రత్యయం అయిన '-ఇ' పరమైనపుడు ఏర్పడ్డ 'కొని' రూపానికి వికల్పంగా 'క' ఆదేశం అవుతుంది.

పట్టుకొను-ఇ=పట్టుకొని (3:4218)
పట్టుక (3:406)

(iii) -అన్ ప్రత్యయం పరమైనపుడు ప్రత్యయంతోకలిసి 'కొను' 'కో'గా మారుతుంది. అపుడు కో+అన్‌లో 'అ'లోపించి కో(న్) అవుతుంది.

ఉదా.

చేసుకొను-అఁ=చేసుకోఁ (5:3626)

"ప(బ)దిలంబు చేసుకోఁ-బరగు నెవ్వరికి?"

తెచ్చుకొను-ఆ(=తెచ్చుకో( (1:4484)
"తనమీద( దెచ్చుకో(-దల(చునె యొకండు"

(iv) -ఇంచు సంశ్లిష్ట ధాతువులుగా ఏర్పడే సందర్భంలో, 'విను-' 'వినిప్-'గా మారుతుంది.

ఉదా.
విను-ఇంచు-ఎ=వినిప్-ఇంచు-ఎ=వినిపించు-ఎ=వినిపించ్-ఎ=వినిపించె(6:10574)

## 4.2.4.5 అనియత మార్పులు పొందే ధాతువర్గ రూపాలు

ఈ వర్గంలో చేరిన ధాతువులు వాటిలోని వర్ణఅనుక్రమంరీత్యా మొదటి, రెండవ ధాతు వర్గాలలో చేరాలి. కానీ ఆయా ప్రత్యయాలముందు అవి పొందే అనియత మార్పులనుబట్టి ఈ వర్గంలో చేర్చబడ్డాయి. (అగు, ఉండు... మొదటి వర్గం. ఇచ్చు, చూచు, చొచ్చు... రెండవ వర్గం.)

### 4.2.4.5.1 అగు

సపదాంశాలు: (i) అయ్-
(ii) ఆయ్-~అయ్యే-
(iii) కా-
(iv) అగు-~ఔ-

(i) అయ్-
ఇది రెండవ తరగతి ప్రత్యయాలలోని ఇకారాద్య ప్రత్యయాలముందు -ఇనా(భూతకాలిక ప్రత్యయం, చూ.4.3.1.1.2) ముందు వస్తుంది. -అయి అనే వర్ణక్రమం -ఐగా రాయడం కనిపిస్తుంది. (చూ. 1.3)

ఉదా.
-ఇ (క్త్వార్థకం) ముందు:

అగు-ఇ=అగ్*-ఇ=అయ్-ఇ=అయి (3:3919) (*చూ. 4.2.2.1)
ఐ (3:4347)

-ఇతి (భూతకాలికం) ముందు:

అగు-ఇతి-న్=అగ్*-ఇతి-న్=అయ్-ఇతి-న్=ఐతిని (5888) (*చూ. 4.2.2.1)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం) ముందు

అగు-ఇన=అగ్*-ఇన=అయ్-ఇన=అయిన (3:3919)
ఐన (5:2526) (*చూ. 4.2.2.1)

-ఇనన్(చేదర్థకం)ముందు:

అగు-ఇనన్=అగ్*ఇనన్=అయ్-ఇనన్=ఐనన్ (3:4347) (*చూ. 4.2.2.1)

(ii) ఆయ్- ~ అయ్య్-

ఇది రెండవ తరగతి ప్రత్యయాలలోని ఎకారాద్య ప్రత్యయాల ముందు వస్తుంది. ఇటువంటి రూపాలను బాలవ్యాకర్త "అగు పోవుల కడవ్రాల కిద్వ్రక్రంబులు పరంబులగునపుడు యకారంబగు", "అగునకు వక్రంబు గూడుచో దీర్ఘంబగు" (చూ. బాలవ్యా. క్రియా.:99,100) అనే సూత్రాలతో సాధించాడు.

ఉదా.
-ఎ (భూతార్థకం) ముందు:

అగు-ఎ-న్=అయ్య్-ఎ-న్=అయ్యెన్ (2:9234)

-ఎడున్ (ఆశీరర్థకం)ముందు:

అగు-ఎడున్=అయ్య్-ఎడున్=అయ్యెడున్ (2:10118)

-ఎడు (తద్ధర్మార్థక ధాతుజ విశేషణం)ముందు:

అగు-ఎడు=అయ్య్-ఎడు=అయ్యెడు (2:2650)

(iii) కా-

మూడవ తరగతి ప్రత్యయాలలోని అకారాద్య ప్రత్యయాలముందు 'కా-' వస్తుంది.

-అన్(అన్నంతం) ముందు:

అగు-అఁ-చేసి=కాఁఅఁ-చేసి=కాఁ-చేసి=కాఁజేసి (4:5466)

-అ (వ్యతిరేకార్థకం) ముందు:

అగు-అ-దు=కా-అ-దు=కాదు (5:1931)
అగు-అ-వు=కా-అ-వు=కావు (6:242)

-అక (వ్యతిరేక క్త్వార్థకం) ముందు:

అగు-అక=కా-అక=కాక (6:1108)
అగు-అని=కా-అని=కాని (6:1270)

"అగు వచ్చు చొచ్చు చూచులకు ముత్తు పరంబగునపుడు కారా చొరు చూడు లగు" (చూ. బాలవ్యా. క్రియా.:91)అనే సూత్రంద్వారా బాల వ్యాకర్త ఇటువంటి రూపాలను సాధించాడు.

-అగు (విధ్యర్థకం) ముందు:

'అగు' ధాతువుకు విధ్యర్థక రూపాలైన '-కమ్ము', '-కండు'లలో '-కమ్ము'తో ఒకే ఒక ప్రయోగం శ్రీరామాయణంలో కనిపిస్తోంది. '-కండు'తో ప్రయోగాలు శ్రీరామాయణంలో లేవు.

అగు-ఉ-మ్ము=కా-ఉ-మ్ము=క-ఉ-మ్ము=కమ్ము (2:3547)
"... సుఖివిఁ గమ్మని..."

ఇక్కడ 'అగు'>`కా'గా మారి తర్వాత హ్రస్వం అవుతుంది.

(iv) అగు- ~ ఔ-

ఇది మొదటి తరగతి ప్రత్యయాలముందు వస్తుంది.

-చున్(శత్రర్థకం)ముందు:

అగు-చున్-అగుచున్ (6:9373)

-దు (తద్ధర్మార్థకం/భవిష్యత్కాలికం)ముందు:

## 4.2.4.5.2 ఇచ్చు

సపదాంశాలు (i) ఇ- ~ ఈ-
(ii) ఇయ్య్- ~ ఈ- ~ ఈయ్-
(iii) ఇచ్చ్-
(iv) ఇచ్చు-

(i) ఇ- ~ ఈ- :

మూడవ తరగతి ప్రత్యయాల్లో ఉకారాద్య ప్రత్యయంముందు ఇది వస్తుంది.

ఉదా.
ఇచ్చు-ఉ-మ్ము-అని=ఇ-ఉ*-మ్ము-అని=ఇ-మ్ము-అని=ఇమ్మని (5:8346)

(ii) ఇయ్య్-~ ఈ- ~ఈయ్- :

మూడవ తరగతి ప్రత్యయాలైన అకారాద్య ప్రత్యయాలముందు ఇది వస్తుంది.

ఉదా.
రానిచ్చు-అక=రానీ-అక=రానీక (6:8826)

(iii) ఇచ్చ్- :

రెండవ తరగతి ప్రత్యయాల ముందు

-ఎ (భూతకాలికం) ముందు:

ఇచ్చు-ఎ- ౦=ఇచ్చ్-ఎ- ౦=ఇచ్చె౦ (5:4901)

-ఇ (క్త్వార్థకం) ముందు:

ఇచ్చు-ఇ=ఇచ్చ్-ఇ=ఇచ్చి (1:2543)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు

ఇచ్చు-ఇన=ఇచ్చ్-ఇన=ఇచ్చిన౦ (1:4809)

(iv) ఇచ్చు- :

మొదటి తరగతి ప్రత్యయాల ముందు

ఉదా.
-దు (తద్ధర్మార్థకం/భవిష్యత్కాలికం)ముందు

తద్ధర్మార్థక/భవిష్యత్కాలిక ప్రత్యయమైన -దు పరమైనపుడు ధాత్వంత ద్విరుక్త చకారం ప్రత్యయ దకారంతో కలిసి ద్విరుక్త తకారంగా మారుతుంది. (చూ. 4.2.2.4)

ఇచ్చు-దు- ౦=ఇత్తు- ౦=ఇత్తు౦(2:1281)
"ఏ(యే)మి కావలసిన-నిత్తు౦ గట్టెదుర..."

## 4.2.4.5.3 ఉండు

సపదాంశాలు (i) లే-
(ii) లే- ~ఉండ్-

(iii) ఉన్న్-

(iv) ఉండ్-

(v) ఉన్-   ~ఉండు-

(vi) ఉన్-

(i) లే- :

మూడవ తరగతి ప్రత్యయాలలోని -అ,-అనిల ముందు వస్తుంది.

ఉదా.

-అ- (వ్యతిరేకార్థకం) ముందు:

ఉండు-అ- ఁడు=లే-అ*- ఁడు=లేఁడు (1:1174)

ఉండు-అ-రు=లే-అ*-రు=లేరు (1:1518)

-అని (వ్యతిరేకార్థక విశేషణ ప్రత్యయం) ముందు:

ఉండు-అని=లే-*అని-లేని (1:2330)

(ii) లే-   ~ఉండ్- :

మూడవ తరగతి ప్రత్యయాలలోని వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయం -అక) ముందు వస్తుంది.

ఉదా.

ఉండు-అక=ఉండ్*-అక=ఉండక (2:2025) (*చూ. 4.2.2.1)

* హ్రస్వాచ్చుగానీ, దీర్ఘాచ్చుగానీ కల ఏకాక్షర ధాతువుకు పరమైన ప్రత్యయాది అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.6)

(iii) ఉన్న్- :

భూతకాల ప్రత్యయమైన -అ-ఆ, భూతార్థక ధాతుజ విశేషణ ప్రత్యయమైన -అ, చేదర్థక/అప్యర్థక ప్రత్యయమైన -అన్‌ల ముందు (చూ. 4.3.1.1.2) వస్తుంది.

-అ (భూతకాలికం) ముందు:

ఉండు-ది=ఉన్న్-అ-ది=ఉన్నది (2:5015)

-అ (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

ఉండు-ఆ-ఁడు=ఉన్న్-ఆ-ఁడు=ఉన్నాఁడు (2:5774)

(iv) ఉండ్- :

-ఇతి, -ఇ, -ఇనన్, -ఎడు, -ఎడిలముందు, మూడవ తరగతి ప్రత్యయమైన -అన్ ముందు వస్తుంది.

-ఇ (భూతకాలికం)ముందు:

ఉండు-ఇ-రి=ఉండ్*-ఇ-రి=ఉండిరి (5:4301) (*చూ. 4.2.2.1)

-ఎ (భూతకాలికం) ముందు:

ఉండు-ఎ-న్=ఉండ్*-ఎ-న్=ఉండెన్ (2:4748) (*చూ. 4.2.2.1)

-ఇతి (భూతకాలికం) ముందు:

ఉండు-ఇతి-న్=ఉండ్*-ఇతి-న్=ఉండితిన్ (2:2317) (*చూ. 4.2.2.1)

-ఇ (క్త్వార్థకం) ముందు:

ఉండు-ఇ=ఉండ్*-ఇ=ఉండి (2:6931) (*చూ. 4.2.2.1)

-ఇనన్ (చేదర్థకం/అప్యర్థకం) ముందు:

కాకయుండు-ఇనఁ=కాకయుండ్*-ఇనఁ=కాకయుండినన్ (4:5672) (*చూ. 4.2.2.1)

-ఎడు (తద్ధర్మార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం) ముందు:

ఉండు-ఎడు=ఉండ్*-ఎడు=ఉండెడు (1:4248) (*చూ. 4.2.2.1)

-ఎడి (తద్ధర్మార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం) ముందు:

ఉండు-ఎడి=ఉండ్*-ఎడి=ఉండెడి (5:974) (*చూ. 4.2.2.1)

-అన్(అన్నంతం)ముందు:

ఉండు-అఁ=ఉండ్*-అఁ=ఉండఁ (5:3137) (*చూ. 4.2.2.1)

(v) ఉన్- ~ఉండు- :

మొదటి తరగతిలోని తద్ధర్మార్థక ప్రత్యయమైన '-దు' భావార్థక ప్రత్యయమైన '-ట' ముందు వస్తుంది. (ఇక్కడ 'ఉన్' లోని నకారం సున్నగా రాయబడుతుంది(చూ.1.3.2))

-దు (తద్ధర్మార్థకం) ముందు:

ఉండు-దు-రు=ఉన్-దు-రు=ఉందురు (6:11893)
ఉండు-దు-రు=ఉండుదురు (2:4010)

-ట (భావార్థకం)ముందు:

ఉండు-ట=ఉన్-ట=ఉంట (5:1369)
ఉండు-ట=ఉండుట (5:5033)

(vi) ఉన్- :

భూతకాలిక ప్రత్యయమైన '-తి' (చూ.4.3.1.1.2(iii)) ముందు వస్తుంది.

ఉదా.

ఉండు-తి-న్-=ఉన్-తి-న్=ఉం-టి-న్=ఉంటిన్ (6:735)

## 4.2.4.5.4 చూచు

సపదాంశాలు (i) చూడ్-

(ii) చూచ్-

(iii) చూచు-

(i) చూడ్- :

మూడవ తరగతి ప్రత్యయాలముందు వస్తుంది.

ఉదా.

-అన్ (అన్నంతం) ముందు:

చూచు-అన్=చూడ్*-అన్=చూడన్ (5:278) (*చూ. 4.2.2.1)

-అ (వ్యతిరేకార్థకం) ముందు:

చూచు-అ-ని=చూడ్*-అ-ని=చూడని (5:1434) (*చూ. 4.2.2.1)

-అక (వ్యతిరేక క్త్వార్థకం) ముందు:

చూచు-అక=చూడ్*-అక=చూడక (5:1770) (*చూ. 4.2.2.1)

-అని (వ్యతిరేక క్త్వార్థక విశేషణం) ముందు:

చూచు-అని=చూడ్*-అని=చూడని (5:1185) (*చూ. 4.2.2.1)

-ఉ (విధ్యర్థకం) ముందు:

చూచు-ఉ-ము=చూడ్*-ఉ-ము=చూడుము (5:3332) (*చూ. 4.2.2.1)

(ii) చూచ్- :

రెండవ తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.

ఉదా.
-ఎ (భూతకాలికం) ముందు:

చూచు-ఎ-న్=చూచ్*-ఎ-న్=చూచెన్ (4:6133) (*చూ. 4.2.2.1)

-ఇతి (భూతకాలికం) ముందు:

చూచు-ఇతి=చూచ్*-ఇతి=చూచితి (*చూ. 4.2.2.1)

-ఇ (క్త్వార్థకం) ముందు:

చూచు-ఇ=చూచ్-ఇ=చూచి (2:6966) (*చూ. 4.2.2.1)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

చూచు-ఇన=చూచ్*-ఇన=చూచిన (2:7127) (*చూ. 4.2.2.1)

-ఎద (తద్ధర్మార్థకం) ముందు:

చూచు-ఎద-న్=చూచ్*-ఎద-న్=చూచెదన్ (6:108) (*చూ. 4.2.2.1)

(iii) చూచు- :

మొదటి తరగతి ప్రత్యయాల ముందు

ఉదా.
-చున్ (శత్రర్థకం) ముందు:

చూచు-చు- ం=చూచుచుం (1:4196)